

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం

**Voice of the leader**

కుప్పంలో అక్రమ అరెస్టులు రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలనకు నిదర్శనం. వైసీపీ నేతల సూచన ప్రకారం టిడిపికార్యకర్తలను అరెస్ట్ చేస్తున్న పోలీసులు తగిన మూల్యం చెల్లించుకుంటారు.



వాతావరణం
31° ⌄24°-32°
గాలిలో తేమ 86%
పొడిగానే ఉంటుంది
బుధ 31° | గురు 30° | శుక్ర 32°

**FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH**



# చరిత్రకు పచ్చబొట్టు

## టిడిపి 40యేళ్ళ ప్రస్థానంపై చంద్రబాబు

> "పేదరికం లేని సమాజ నిర్మాణం జరగాలన్నదే ఎన్టీఆర్ ఆశయం. ఆ దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దతానికి కంకణబద్ధులై పనిచేద్దాం.అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా, ఎప్పుడూ ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే పార్టీగా రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేయాల్సిన అవసరముంది
> - చంద్రబాబునాయుడు

తెలుగుదేశంపార్టీ తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రోజు తెలుగు జాతి చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచి పోతుందని పార్టీ అధినేత చంద్రబాబు వెల్లడించారు. ఎన్టీఆర్ తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 40యేళ్ళు పూర్తయిన సందర్భంగా చంద్రబాబు సోమవారం పార్టీ శ్రేణులకు ఒక సందేశాన్ని పంపించారు. టిడిపి ప్రభుత్వ ఏర్పాటుతోనే తెలుగువారి జీవితాల్లో సామాజిక, ఆర్థిక రంగాల్లో పెనుమార్పు చోటుచేసుకుందన్నారు. టిడిపి ఆవిర్భావానికి ముందు, తర్వాత అని రెండు దశలలో తెలుగుజాతి పయనాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. అప్పటి దారుణ రాజకీయ పరిస్థితులు, ప్రజల వెతలు చూసిన ఎన్టీఆర్, పేదరికం లేని సమాజం కోసం పార్టీపెట్టి 9నెలల్లో అధికారం చేపట్టారని గుర్తుచేశారు. రూ.2లకే కిలోబియ్యం, భూమిశిస్తు రద్దు, సింగిల్ విండో విధానం, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, రూ.50లకే హార్స్ పవర్ విద్యుత్, మహిళలకు ఆస్తిహక్కు, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం, పింఛన్లు, జనతవస్త్రాలు వంటి సంక్షేమ విప్లవాత్మకమైన కార్యక్రమాలు అమలు చేసిన ఘనత టిడిపికే దక్కుతుందని వివరించారు. మహిళలకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు, ప్రత్యేకంగా ఒక యునివర్సిటీ ఏర్పాటు చేసింది టిడిపియేనన్నారు. జనాభాలో సగానికి పైగా వున్న బీసీలకు రాజ్యాధికారం దక్కింది టిడిపి ఆవిర్భావంతోనేనని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించి బీసీలు రాజకీయ ఎదుగుదలకు టిడిపి కృషిచేసిందన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పెద్ద ఎత్తున స్కూళ్ళు, ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలలు ఏర్పాటు ద్వారా పేదల ముంగిటకు విద్యను తీసుకొచ్చినట్టు తెలిపారు. ఎన్టీఆర్ తెలుగువారిలో ఆత్మగౌరవాన్ని తెచ్చిపెడితే, తాను వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాను అని చెప్పారు. తాను సిఎం అయిన తర్వాత పాలనలో జవాబుదారీతనం తీసుకువచ్చినట్టు తెలిపారు. పాలకులు అంటే సేవకులు అనే నినాదంతో ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేశామన్నారు. దీంతో ప్రపంచంలో ఎక్కడచూసినా తెలుగుప్రజలు ముందువరుసలో వున్నారని చెప్పారు.

LISTEN | WATCH

**అభిప్రాయం**

టిడిపి హయంలోనే సామాజిక న్యాయం అమలైందని భావిస్తున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 92% | 4% | 4% |


రేపటి ప్రశ్న : చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల భేటీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమేనని భావిస్తున్నారా?

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**



## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే: చంద్రబాబు, పవన్

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దానిలో భాగంగానే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, టిడిపి అధినేత చంద్రబాబును కలిశారు. జీవో నంబరు 1 పర్యవసానంగా రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులపై ఇరువురూ సుదీర్ఘంగా చర్చించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలసికట్టుగా పొరాడి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని ఇరువురూ ఒక నిర్ణయానికి వచ్చారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలతో కలసి ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. కుప్పంలో ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరు, రాష్ట్రంలో వైసీపీ సాగిస్తున్న అరాచకాలపై చర్చ కోసమే కలుసుకున్నట్టు ప్రకటించారు.

రాష్ట్రీయం పేజీ 7



తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ విశిష్ట అతిథిగా లోకేష్

ప్రజావాణి పేజీ 9



బడుగులకు రాజ్యాధికారం దక్కిన రోజు: అచ్చెన్నా

ప్రత్యేకం పేజీలు 15



వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారు

ఎన్టీఆర్ ప్రత్యేకం పేజీ 16



జాతీయ రాజకీయల్లో ప్రధాన పాత్ర

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

టిడిపి, జనసేన పొత్తువల్లే రాష్ట్రానికి వెలుగు వస్తుంది. బాబు, పవన్ కలిస్తే జగన్ ఎందుకు భయపడుతున్నారు. రేపు పొత్తు కుదిరితే రాష్ట్రం వదిలిపెట్టి వెళ్లిపోవడం ఖాయం.

- బండారు సత్యనారాయణమూర్తి, మాజీమంత్రి



## పాలన అధ్వాన్నం

ఏం చేద్దాం

### ప్రభుత్వం పాలనలో సామన్యులకు తప్పని ఇక్కట్లు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలనలో సామాన్యులు ఇక్కట్లు పడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపు పేటలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. నగం పంచాయతీ అధ్యక్షులురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా నాయకులు సువ్వాడ రవిశేఖర్, కంది చంద్రశేఖరరావు, గేదెల రాజారావు ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు.

ఆశాభావం

### ప్రజల నమ్మకాన్ని నిలబట్టుకుంటా: గొంప కృష్ణ

జామి మండల కేంద్రంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహిం చారు. శృంగవరపుకోట టిడిపి నియోజకవర్గ నాయకులు గొంప కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. వైసిపి పాలనలో ప్రజలందరూ చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గొంప కృష్ణ ఆధ్వర్యం లో టిడిపి మరింత బలీపేతం అవుతుందన్నారు. ప్రజల పెట్టు కున్న నమ్మకాన్ని, నిలబెట్టు కుంటానని కృష్ణ అన్నారు.

తెలుసుకోండ

### రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగిస్తోంది

రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని చీపురుపల్లి నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోరాడ రామకృష్ణ అన్నారు. గరివిడిలో ఆయన మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోయిందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు మృగ్యమయ్యాయన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని కోరాడ కోరారు.



# తెలుగుజాతి కోసమే తెలుగుదేశం

- నాడు స్వర్ణయుగం, నేడు సైకో పాలన
- మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

తెలుగు వారికి జరుగుతున్న అవమానాన్ని వ్యతిరేకిస్తూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టారని పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చెప్పారు. విశాఖ టీడీపి కార్యాలయంలో సోమవారం అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడారు. ఎన్టీఆర్ హయంలోనే యువతకు ఎక్కువ అవకాశాలు లభించాయని అన్నారు. మునిసిబ్, కరణం, పటేల్ పట్వారి వ్యవస్థలను రద్దు చేసి తెలంగాణ ప్రాంతంలో బిసి వర్గాలకు ఎంతో మేలు చేశారని చెప్పారు. మహిళలకు ఆస్తిలో వాటా ఇవ్వటంతో పాటు విద్య ఉద్యోగ రంగాల్లో వారికి రిజర్వేషన్ కల్పించారని ఆయన వివరించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కేంద్రంలో మహిళ బిల్లు రూపొందించారని చెప్పారు. వ్యవసాయంలో మోటార్లకు హార్స్ పవర్‌కు ఏబై రూపాయలకే విద్యుత్ సరఫరా చేసి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడినట్టు తెలిపారు. ఎన్టీఆర్ సాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఎన్టీఆర్ హయాంలో స్వర్ణయుగం చూశాం, ఇప్పుడు సైకో పాలన చూస్తున్నామని విమర్శించారు. ఈ సమావేశంలో పల్లా శ్రీనివాసరావు, వంగలపూడి అనిత పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి

ప్రజా వ్యతిరేక విధానాలు చేపడుతున్న వైసిపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయ రామరాజు పిలుపునిచ్చారు. జియ్యమ్మవలస మండలం తురకనాయుడువలస గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. విజయరామరాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు. నిత్యవసర వస్తువులు, కరెంట్ చార్జీలు, గ్యాస్ ధరలు, పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## విజ్ఞప్తి

### వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి

రాబోవు ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుపొందడానికి ఇప్పటినుండే అందరూ కృషి చేయాలని శత్రుచర్ల కోరారు. వైసిపి సైకో పాలనకు చరమగీతం పాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



### రాష్ట్రాభివృద్ధిని మరచిన వైసిపి ప్రభుత్వం: కోళ్ల

వైసిపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని మరచిందని శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికిలో భాగంగా శృంగవరపుకోట మండలం, రేవళ్ళపాలెంలో ఆదివారం రాత్రి ఎస్ కోట మండల టిడిపి అధ్యక్షుడు జి. ఎస్. ఎస్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలతో సమావేశమై, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు చంద్రబాబు ఏర్పాటు చేసిన 92 612 92 612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి, తమ సమస్యలు తెలపాలని ఆమె కోరారు. ప్రభుత్వ నిరంకుశ పాలన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని, ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు. పలువురు పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



LISTEN

శృంగవరపుకోట నియోజకవర్గంలోని జామి మండల కేంద్రంలో టీడిపి నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గొంప కృష్ణ, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఇరు పార్టీల నేతలు కలిస్తే జగన్‌కు అంత భయమెందుకు. రేపు పొత్తు కుదిరితే రాష్ట్రం నుంచి పారిపోవాల్సిందే. జగన్ చీకటి పాలనకు చివరి రోజులు వచ్చాయి.

-జవహర్, మాజీ మంత్రి

# సంకేమ పథకాల సృష్టికర్త 'ఎన్టీఆర్' ఆనాటి నిబద్ధత, నిజాయితీ ఏది?

- ప్రమాణ స్వీకార దినోత్సవంలో టీడీపీ నేతలు

విప్లవాత్మక పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి తారకరామారావు అని,ఆయన సుపరిపాలన దేశంలో రాజకీయ నాయకులకు ఆదర్శమని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజును పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గన్ని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం సినీ రంగాన్ని విడిచిపెట్టి రాజకీయాలలో అడుగుపెట్టిన ఎన్టీఆర్ 9 నెలలు చైతన్య రథం మీద రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారని పేర్కొన్నారు.



LISTEN

ఈ కార్యక్రమంలో గన్ని కృష్ణ, యర్రా వేణుగోపాలరాయుడు, కాశి నవీన్ కుమార్, గొర్రెల రమణ, ఎవివి సత్యనారాయణ, రొక్కం సత్యనారాయణ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి: ఎమ్మెల్యే మంతెన

ఆకివీడు నగర పంచాయతీలో 12వ వార్డులో 40 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే మంతెన రామరాజు నివాళు లర్పించారు. పేదలకు దుప్పట్లు ,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ వార్డులో ప్రతి ఇంటికి తిరిగి రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను ప్రజలకు వివరించామని అన్నారు. అక్కడి ప్రజలు వారి సమస్యలను తన వద్దకు తీసుకు వచ్చారని తెలిపారు. సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

సహాయం

### వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ఉత్తర అమెరికాలో ఉన్న ప్రవాసాంధ్ర సంస్థ తానా ఫౌండేషన్, తణుకు తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో తానా ఫౌండేషన్ కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ రాజా కుసుకుర్తి వారి ఆర్థిక సహకారంతో 150 మంది వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు.వేల్పూరు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

హామీ మరచి

## ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ప్రజలకు నరకం చూపిస్తున్నారు

ఒక్క అవకాశం అంటూ అధికారం లోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు నరకం చూపిస్తున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడిపి ఇన్చార్జి బడేటి చంటి ధ్వజమెత్తారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా స్థానిక 35వ డివిజన్ రామాలయం వద్ద రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న బడేటి చంటి ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరించారు. అనంతరం మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి జనం నెత్తిన భస్మాసురుడిలా చేయి పెట్టారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ సర్వనాశనం అయ్యాయన్నారు.



LISTEN

ఎన్టీఆర్ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆకివీడులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామరాజు

సంక్షిప్తం

అన్యాయం

## రోడ్డు నిర్మించాలని పాదయాత్రగా వెళితే అరెస్టు

జంగారెడ్డి గూడెం నుంచి శ్రీనివాసపురం మీదుగా మైసన్నగూడెం వెళ్లే పీఆర్ రహదారిని నిర్మించాలని సోమవారం టీడిపి నేతలు పాదయాత్ర చెపట్టారు. భారీ గోతులతో అధ్వానంగా ఉన్న మైసన్నగూడెం రోడ్డు నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే కార్యాలయం వరకు పాదయాత్రగా వెళుతున్న టిడిపి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇది అన్యాయమని, వారిని విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు.

మోసం

## నవరత్నాల పేరుతో అంతా ఆర్భాటం, హడావుడి

నవరత్నాల పేరుతో ఆర్భాటం తప్పా పేదలకు పని కల్పించే విధానం లేకపోవడంతో అన్ని కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధా కృష్ణ అన్నారు. ఇరగవరం మండలం రేలంగి గ్రామం ఇందిరానగర్‌లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి కరువైందని అన్నారు.

నిరసన

## చీకటి జీవోలు రద్దు చేయాలని టీడిపి నేతల నిరసన

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే చీకటి జీవో రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ ఆచంట నియోజకవర్గ నాయకులు మార్టేరు సెంటర్‌లో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. జీవో 1 ప్రతులను దహనం చేశారు. ఎస్సీ విభాగం నాయకుడు జిర నరసింహ మూర్తి మాట్లాడుతూ ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం బ్రిటీష్ కాలం నాటి జీవోలను తెచ్చిందన్నారు. టీడీపీ పెనుగొండ, పోడూరు నాయకులు మాట్లాడారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలయికతో జగన్ దుష్ట పాలనకు తుది ఘడియలు సమీపించాయి. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి.

- యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే



## సంక్షిప్తం

పోరాటం

### చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం, దోమలగుండం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు జరపాల గోవిందు నాయక్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జీవీ ఆంజనేయులు పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

ఉద్యమం

### తిరువూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు టౌన్‌లో జరిగింది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ ఆధ్వర్యంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తొలుత ర్యాలీగా వెళ్లిన టీడీపీ నాయకులు స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు.

దాతృత్వం

### నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య కేంద్రం

టీడీపీ యువనేత నారా లోకేశ్ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణం, రూరల్ మండల ప్రజల కోసం స్థానిక టిప్పర్ల బజార్‌లో ఉచిత ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. 200 మందికిపైగా రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తారు. మందులకు కూడా రూపాయి తీసుకోరు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకూ ఈ కేంద్రం అందుబాటులో ఉంటుంది.

# కొండప్రాంతవాసులకు కనీస సౌకర్యాలు కల్పించలేని దుస్థితి ఈ ప్రభుత్వానిది

పర్యటన

కొండ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. విజయవాడలోని ఆరో డివిజన్ కొండ ప్రాంతంలో ఉన్న గంగానమ్మ స్ట్రీట్ ఏరియాలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కొండ ప్రాంతాల్లో రోడ్లు, మెట్లు, తాగునీరు సౌకర్యాన్ని కల్పించలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందన్నారు. టీడీపీ హయాంలో కొండ ప్రాంతాల్లోని సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిపెట్టి మెట్లు, రోడ్లు, తాగునీరు అందించామన్నారు. ఈ డివిజన్‌లో మెట్లు సరిగ్గా లేకపోవడం వల్ల ఓ వ్యక్తి పడి కాలు విరగటంతో ఆరు నెలలుగా మంచం మీదే ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కొండ ప్రాంతంలో మెట్లు, రోడ్డు నిర్మాణానికి కార్పొరేషన్ వారు అనుమతులు ఇచ్చినా టెండర్లలో పాల్గొనడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్లే కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు.

ఆవేదన

### కాంట్రాక్టర్ల ఉసురు తీస్తున్నారు

కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గద్దె పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా సోమవారం చిలకలూరిపేటలోని కొత్తపాలెం గ్రామ సమీపంలో పర్యటిస్తూ స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 6వ డివిజన్ కొండ ప్రాంతంలో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

మండిపాటు

### జగన్ పాలనలో అన్ని వర్గాలకు ఇబ్బందులే

జగన్ పాలనలో మహిళలు, పేదలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ వర్గాలు, యువత మోసపోయారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చిలకలూరిపేట నియోజకవర్గం కొత్తపాలెం గ్రామ సమీపంలో సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ కొండవీటి కోట అభివృద్ధిని అటకెక్కించారని మండిపడ్డారు. కరెంటు మీటర్ల పేరుతో రూ.3,500 కోట్ల భారీ దోపిడీకి తెరతీశారని, ఆ భారమంతా రైతులపైనే వేస్తారన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలతో పాటు మద్యం ధరలు భారీగా పెరిగాయన్నారు. టీడీపీ హయాంలో 80 రూపాయలు ఉన్న మద్యం బాటిల్ ధర వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.250కు పెరిగిందన్నారు. ఇసుక, మట్టి, సిమెంట్, ఇనుము ధరలు విపరీతంగా పెరిగిపోయాయని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిస్తేనే అధికార పార్టీ నాయకులకు బట్టలు తడిసిపోతున్నాయన్నారు. ఇక వారిద్దరూ కలిస్తే అధికార పార్టీ పరిస్థితి ఏమిటో అర్థం కావట్లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు సభలకు వస్తున్న జన ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేక చీకటి జీవోను తీసుకొచ్చారన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు, జనసేన నేత పవన్‌కల్యాణ్ కలిస్తే ప్రభుత్వానికి ఎందుకు వణుకు పుడుతోంది. ప్రతిపక్షాలు ఏకమై వైసిపిని గద్దె దింపే రోజు దగ్గర్లోనే ఉంది.

- డా పాశిం సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే

తెలుసుకోండి

ఇది సత్యం

## వైసిపి పాలనలో ప్రజల నిలువు దోపిడీ: ముక్కు

వైసిపి ప్రభుత్వం మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువు దోపిడీ చేస్తోందని మాజీ ఎమ్మెల్యే టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విమర్శించారు. పామూరు మండల కేంద్రంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇదే మన ఖర్మ

## ప్రజావ్యతిరేక నిర్ణయాలతో ప్రజల ఇక్కట్లు

ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బేస్తవారిపేట పట్టణంలో పర్యటించారు. స్థానిక టిడిపి నాయకులు నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో ముఖ్య అతిథిగా అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.

హామీ

## అధికారంలోకి వచ్చాక సమస్యల పరిష్కారం: నెలవల

తడ మండలం కారూరు పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాజీ పార్లమెంటు సభ్యుడు, సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజా సమస్యలను తెలుసు కొని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.



LISTEN

మార్కాపురంలోని 26వ వార్డులోని 66, 67వ బూత్‌లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరిగింది. నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు పద్ధతిగా మాట్లాడకపోతే సహించేది లేదు

ఇవేం రాజకీయాలు

అధికార వైసిపి నాయకులు పద్ధతిగా మాట్లాడుతూ పద్ధతి రాజకీయాలు చేయాలని దిగజారుడు రాజకీయం చేస్తే సహించే ప్రసక్తే లేదని అంతకన్నా ఎక్కువ మాట్లాడతామని ముత్తుకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని పంటపాలెం గ్రామంలోని తన నివాసంలో పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి విలేకరులతో మాట్లాడారు. తమ నాయకులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు పొలిరెడ్డి చిన్నపరెడ్డి విమర్శలు చేయడం చాలా సిగ్గుచేటని, దిగజారుడు మాటలు మాట్లాడితే అంతు చూస్తామని హెచ్చరించారు. సోమిరెడ్డిని విమర్శించే స్థాయి నీకు ఉందా అంటూ ఆయన ప్రశ్నించారు. అనేక కేసుల్లో ముద్దాయిగా ఉండి రాజకీయం చేస్తున్న పొలిరెడ్డికి తగిన బుద్ధి చెబుతామని పార్టీ మండల అధ్యక్షుడు పల్లం రెడ్డి ప్రత్యక్షంగా హెచ్చరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తన అనుచరుల చేత నీదాతినీచంగా మాట్లాడించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీ 43 వేల 50 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కోత విధించి 25 వేలు ఇస్తే సమాధానం చెప్పాల్సిన వైసిపి మీనమేషాలు లెక్కిస్తోందని అన్నారు. ప్యాకేజీ ద్రోహం చేసి మరల టిడిపిని విమర్శిస్తారా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

హెచ్చరిక

## వైసిపి నేతలు పద్ధతి మార్చుకోవాలి

మండల బీసీ సెల్ అధ్యక్షులు పల్లికొండ శీనయ్య మాట్లాడుతూ వైసిపి అంటేనే కల్తీ పార్టీ అని ఆ పార్టీ నాయకులు మాజీ మంత్రి సోమిరెడ్డి అని దూషించడం చాలా బాధాకరమన్నారు. ఇకనైనా వైసిపి నేతలు పద్ధతి మార్చుకోవాలని సూచించారు.



LISTEN

ప్రముఖ సినీ నటులు రజనీ కాంత్ సోమవారం రాత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన దృశ్యం.

## సంక్షేమం మాటున వైసిపి అక్రమాలకు పాల్పడుతోంది

ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలంలోని మల్లారం ఎస్సి పాలెంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజక వర్గ ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబు ఇంటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్రోచర్‌లను ప్రజలకు పంపిణీ చేసి రాష్ట్రంలో జరుగుతున్న పాలన గురించి వివరించారు. సంక్షేమం మాటున వైసిపి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిస్తే అధికార పార్టీ నాయకుల వెన్నులో ఎందుకు వణుకు పుడుతుందో తెలియట్లేదు. జగన్ గద్దె దిగే సమయం ఆసన్నమైంది.

-ఆర్.శ్రీనివాసరెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు

## సంక్షిప్తం

అభయం

### పేదల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. టిడిపి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గంటా నరహరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట ఇన్‌చార్జి బత్యాల చంగల్‌రాయుడు తదితరులు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధిష్టానానికి చెప్పి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

పోరాటం

### కేవీబీ పురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీ పురం మండలంలోని అంజూరు పంచాయతీలో జరిగింది. కేవీబీ పురం మండల అధ్యక్షుడు రామాంజుల నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టిడిపి సత్యవేడు ఇన్‌చార్జి హేమలత అధ్యక్షత వహించారు. నియోజకవర్గ పరిశీలకుడు మలిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు.

ఆగ్రహం

### పంచాయతీ కార్యాలయం తరలింపు తగదు

ప్రజలకు అందుబాటులో, కమలాపురం నడిబొడ్డున ఉన్న నగర పంచాయతీ కార్యాలయాన్ని ఎక్కడో మారుమూలకు తరలించడాన్ని టిడిపి నాయకులు ఖండించారు. కమలాపురంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. టిడిపి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ బాషా మాట్లాడుతూ కార్యాలయ తరలింపు నిర్ణయం ఉపసంహరించుకోకపోతే మంగళవారం కార్యాలయం వద్ద నిరసన చేపడతామన్నారు.



LISTEN

వైసిపి నేతల ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నందుకు నిరసనగా రాయదుర్గంలోని తన ఇంటి వద్ద రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తున్న కాల్వ శ్రీనివాసులు

మండిపాటు

### అధికార దాహంతో ఇష్టారాజ్యంగా వైసిపి పాలన

జగన్ తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని, ఇష్టారాజ్యంగా ప్రణాళిక లేని పాలనను సాగిస్తూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా ఆయన డోన్‌లోని 14వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు ఎక్కడ సభ నిర్వహించినా ప్రజలు పోటెత్తుతున్నారని. జగన్ మోసాలను, ద్రోహాలను బయటపెడతారనే ఉద్దేశంతో చీకటి జీవోలతో కుట్రలు చేస్తున్నారన్నారు. చంద్రబాబును సీఎంను చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# కాల్వ శ్రీనివాసులు పాదయాత్రకు పోలీసుల అడ్డు, ఉద్రిక్తత

**హౌస్ అరెస్టును ఛేదించి బయటకొచ్చిన టిడిపి నేత, రోడ్డుపైనే నిరసన ప్రదర్శన**

రాయదుర్గంలో వైసిపి నేతల ఇసుక అక్రమ రవాణాకు నిరసనగా పాదయాత్ర చేపట్టిన టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులును పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రాయదుర్గంలో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. కాల్వ శ్రీనివాసులు పాదయాత్రకు బయల్దేరుతుండగా, పోలీసులు ఆయన్ను హౌస్ అరెస్టు చేశారు. ఇంటి ప్రహరీ దూకి బయటకు వచ్చిన కాల్వ శ్రీనివాసులు రోడ్డుపైనే బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో టిడిపి నాయకులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది.పోలీసుల తీరుకు నిరసనగా టిడిపి కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి సాగిస్తున్న అక్రమ ఇసుక దందాను ప్రజలకు తెలియజెప్పడానికి తాను పాదయాత్ర చేపట్టానని, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ చేస్తూ సహజ సంపదలను కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. బళ్లారి, బెంగళూరుకు కాపు రామచంద్రారెడ్డే ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, ఈ విషయాన్ని కాంట్రాక్టర్లే చెబుతున్నారన్నారు.

ఆగ్రహం

### వైసిపి నేతల ఇసుక అక్రమాలు

డి.హీరేహాళ్ మండలం వైసిపి కన్వీనర్ వన్నూరు స్వామి, మార్కెట్ యార్డు ఛైర్మన్ భోజరాజనాయక్ కలిసి కూడ్లూరు, తిమ్మలాపురం గ్రామాల్లో పెద్ద ఎత్తున కర్ణాటకకు ఇసుక తరలిస్తున్నారని కాల్వ శ్రీనివాసులు ఆరోపించారు.



LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా డోన్‌లోని 14వ వార్డులో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న టిడిపి నేత సుబ్బారెడ్డి

చైతన్యరథం

https://www.telugudesam.org/

నందమూరి తారకరామారావు గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జనవరి 9 రోజు నిజమైన పండగరోజు. ఎన్టీఆర్ గారి క్రమశిక్షణ, సంపాదించిన కీర్తి, చూపిన స్ఫూర్తి తెలుగుదేశం బలం.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

తెలుగు దేశపు అనుబంధ విభాగమైన "తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్" కార్యక్రమాన్ని వివిధ రాష్ట్రాల నుండి హాజరైన విద్యార్థులు అహ్లువాలియా మరియు లోకేష్‌తో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

అతిథి

## 'తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్' విశిష్ట అతిథిగా లోకేష్

తెలుగు దేశపు అనుబంధ విభాగమైన 'తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్' ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ పాలసీ -ఇంటర్న్‌షిప్‌కు ప్రత్యేక ఆహ్వానితులుగా మాంటెక్ సింగ్ అహ్లువాలియా, విశిష్ట అతిథిగా నారా లోకేష్ పాల్గొని తమ అభిప్రాయాలను, అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. సుమారు గంటన్నరకుపైగా సాగిన కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మాంటెక్ సింగ్ గారి అనుభవం, 1991 ఆర్థిక సంస్కరణల ప్రభావం వాటి వెనుక కృషి విద్యార్థులను మంత్రముగ్ధులను చేసాయి. నారా లోకేష్ వరల్డ్ బ్యాంకు ఉద్యోగ అనుభవం, పబ్లిక్ పాలసీల ప్రాముఖ్యత గూర్చిన విపులీకరణ ఆయనలోని కొత్త కోణాల్ని పరిచయం చేసింది. తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షురాలు తేజస్వి పొడపాటి ఈ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించారు.

వేధింపులు

## రాష్ట్రంలో పోలీసుల అరాచకం: చంద్రబాబు

307 సెక్షన్ పోలీసులు ఉల్లంఘిస్తున్నారు.
డిజిపికి చంద్రబాబునాయుడు లేఖ

పోలీసులే ఫిర్యాదుదారులుగా టీడీపీ మద్దతుదారులపై అక్రమ కేసులు పెడుతున్నారని.సెక్షన్ 307 దుర్వినియోగం చేసి టీడీపీ కార్యకర్తలను వేధిస్తున్నారని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు రాష్ట్ర డిజిపికి రాసిన లేఖలో ఆరోపించారు. సెక్షన్ 307 విషయంలో సుప్రీం కోర్టు ఆదేశాల ఉల్లంఘన జరుగుతోందని, కుప్పం, పుంగనూరు, మాచర్ల తదితర ప్రాంతాల్లో అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని ఆయన కోరారు. అనైతిక, చట్ట విరుద్ధమైన ఎఫ్ఐఆర్ ఆధారంగా పోలీసులు టీడీపీ కార్యకర్తలను విచక్షణారహితంగా అరెస్టు చేసి వేధిస్తున్నారని పేర్కొన్నారు. కుప్పంలో టీడీపీ మద్దతుదారులపై విచక్షణా రహితంగా లాఠీచార్జ్ చేసిన తర్వాత పోలీసులే సెక్షన్ 307 కింద టీడీపీ కార్యకర్తలపై కేసులు పెటారని, నాడు డ్యూటీలో ఉన్న పోలీసులు యూనిఫాం, నేమ్ బ్యాడ్జ్ ధరించలేదని, అదే తరహాలో మఫ్టీలో పోలీసులు నేడు బాధితులను అరెస్టు చేస్తున్నారని వివరించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అరెస్టుల సమయంలో పోలీసులు యూనిఫాంలో ఉండాలని, వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారో తదితర వివరాలను లిఖిత పూర్వకంగా కుటుంబ సభ్యులకు తెలియజేయాలి. ఈరోజు, కుప్పం అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఈశ్వరప్ప, గణేష్‌లను యూనిఫాంలో లేని వ్యక్తులు వెళ్లి అరెస్ట్ చేశారని, కుటుంబ సభ్యులకు సమాచారం కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇదే ధోరణి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ. పుంగనూరు, మాచర్ల అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. పోలీసుల ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన అన్నారు. పోలీసులు తమ పార్టీ కార్యకర్తలను నేరస్థులుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించకుండా అధికార వైఎస్సార్‌సీపీ నేతలకు కొమ్ము కాస్తున్నారని, పోలీసు శాఖాధిపతిగా మీరు అధికార దుర్వినియోగాన్ని నియంత్రించే ప్రయత్నం చేయ్యాలని కోరారు.

ఆకాంక్ష

## ఉప్పాడిలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమం

ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తెదేపా నాయకులు సోమవారం కాట్రేనికోన మండలం ఉప్పాడిలో నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు హాజరయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజల సమస్యలు పరిష్కారం అవ్వలన్నా చంద్రబాబు మళ్ళీ సీఎం కావాలని ఆకాంక్షించారు.



హౌస్ అరెస్టు

## మాజీ మంత్రి కాల్వ ఇంటి వద్ద పోలీసులు

అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఇంటి వద్ద సోమవారం పోలీసులు భారీగా మోహరించారు. నియోజకవర్గంలో ఇసుక అక్రమ దందాపై పాదయాత్ర చేపట్టనున్నారు. అయితే కాల్వ పాదయాత్రకు లా అండ్ ఆర్డర్ దృష్ట్యా పోలీసులు అనుమతి నిరాకరించామని తెలిపారు. అందులో భాగంగానే మాజీ మంత్రి కాల్వకు పోలీసులు నోటీసులు అందించారు. పాదయాత్ర చేసి తీరుతామని మాజీ మంత్రి కాల్వ తెలపడంతో పోలీసులు ఆయన్ను ఇంటి వద్ద హౌస్ అరెస్ట్ చేసి భారీగా పోలీసులను మొహరించారు.

# ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

ఆంధ్రుల అభిమాన శకపురుషుడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిల్లా నందమూరి తారకరామా మోక్షజ్ఞ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగర్ కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక 80 ఫీట్ రోడ్డు ఓపెన్ గ్రౌండ్లో లెజెండరీ బ్లడ్ డొనేషన్ మరియు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు, మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



LISTEN

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నందమూరి తారకరామా మోక్షజ్ఞ సేవా సంఘం వారు ఘనంగా నిర్వహించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1940



భారతీయ శాస్త్రీయ సంగీత కళాకారుడు జేసుదాస్ జన్మదినం. అనేక భాషల సినిమాలలో సుమారు 80 వేల పాటలు పాడారు.




చైతన్యరథం

మంగళవారం, 10 జనవరి 2023

## ఉద్యోగులపై సర్కార్ అపనమ్మకం

పిఆర్సి, డిఏ, ఓపిఎస్, హెల్త్ స్కీం లాంటి ప్రయోజనాలు కల్పించడంలో పూర్తిగా చేతులెత్తేసిన జగన్ సర్కారు వారికి సకాలంలో జీతాలు కూడా ఇవ్వటం లేదు. తమ సమస్యల పరిష్కారానికి సంక్రాంతి తర్వాత ఉద్యమించాలని నిర్ణయించిన ఉద్యోగులపై ప్రభుత్వం పగబట్టింది. వారిని వేధించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఉద్యోగులను నిఘా నేత్రంలో బంధించాలని రంగంలో దిగింది. ఆఫీసుకు సకాలంలో వస్తున్నారా, హాజరు, పని తీరును సహా డేగ కన్ను వేయటానికి ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని వైసిపి సర్కార్ నిర్ణయించుకోంది. అనుకున్నదే తడవుగా చేసేయటం జగన్‌కు అలవాటు. తక్షణం ఆదేశాలు వెళ్ళిపోయాయి. జిల్లాలో కలెక్టర్లు అత్యుత్సాహంతో చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలు అమలు చేసి ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే ఉద్యోగులను మొదటి నుంచి కూడా వైసిపి సర్కార్ అనుమానిస్తూనే ఉంది. మొదట్లో బయోమెట్రిక్ తప్పని సరి చేసి, ఇటీవల ఫేషియల్ అటెండెన్స్ ప్రక్రియ తెచ్చింది. అయినా ఉద్యోగులపై నమ్మకం కుదర లేదు. సమస్యలు, జీతాలపై నోరు విప్పకుండా ఆత్మ రక్షణలో పడేసేందుకు ఆఫీసుల్లో వారిపై డేగా కన్ను వేయాలని నిర్ణయించుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా బయోమెట్రిక్ ప్రతిపాదన వస్తేనే రాష్ట్రమంతటా ఉద్యోగులు భగ్గుమని, దానిని ఒక ఉద్యమంగా మలిచారు. జగన్ హయంలో అడుగడుగున నిర్బంధాలు కొనసాగుతున్న చేష్టలుడిగి చూస్తుండి పోతున్నారు. ఏమి చేయాలో పాలుపోక కుమిలి పోతున్నారు.

## ఉచిత బియ్యం అమ్మేసుకుంటున్నారు

పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం పంపిన బియ్యాన్ని సైతం వైసీపీ నేతలు అమ్మేసుకొని కోట్లు గడిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. 9 నెలలపాటు పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం నాలుగు నెలలు మాత్రమే పంపిణీ చేసి మిగతా ఐదు నెలల బియ్యం ఏమయ్యాయని కేంద్రం అడిగినా రాష్ట్ర సర్కార్ నోరెత్తడం లేదు. 2022లో ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు రేషన్ కార్డులు ఎంతమంది పేర్లు ఉంటే ఎంతమందికి తలా 5 కిలోలు ఉచితంగా బియ్యం ఇవ్వాలని కేంద్రం ఆదేశించింది. టిడిపి ప్రభుత్వంలో పండుగ సమయంలో ఉచితంగా ఆరు రకాల వస్తువులు ఇచ్చేవారు. ఇప్పుడు అటువంటి వాటి ఊసే లేదు. ఎందుకు ఇవ్వడం లేదో తెలీక ప్రజలు అయోమయంలో పడ్డారు.

1923 100 2023


పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1983 ఎన్నికల ప్రచారం సమయంలో కల్లుగీత కార్మికునితో మాట్లాడుతూ వారి సమస్యలను వింటున్న ఎన్టీఆర్.

# పేదల సంరక్షణ, వారి భవిత, తెలుగు దేశానికి రెండు కళ్ళు




అంచా అయ్యేశ్వరరావు

అబద్ధాలు, అతిశయోక్తులు, ఆధిక్యతా కాంక్షల ప్రతీక జగన్ రెడ్డి విచక్షణ, సానుభూతి రాహిత్యాలకు పరాకాష్ట అయిన జగన్ రెడ్డి మానసికతను గత భాగంలో చర్చించుకున్నాం. దీనికి కొనసాగింపుగా...

3. ఇతరుల హక్కుల ఉల్లంఘన :
సీరియల్ కిల్లర్స్ అమాయకుల జీవన హక్కును చిదిమేస్తారు. ఇదే కోవలో తన అరాచకాలను, అన్యాయాలను ప్రశ్నించే బడుగు, బలహీన, మైనార్టీ, వెనుకబడిన వర్గాలు, వారి తరపున పోరాటం చేసే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసి, వారి హక్కుల ఉల్లంఘనకి జగన్ కంకణం కట్టుకున్నారు. తాజా చీకటి జీవో నెంబర్ - 1 ఓ ఉదాహరణ. భూకబ్జాలతో ఆస్తి హక్కు హరణం

4. చట్టాలు, నియమాలు, నైతిక విలువలు సైకోలకు ఉండవు :
అనునిత్యం జగన్ ప్రభుత్వం వీటిని ఉల్లంఘిస్తోంది. ఇప్పటివరకు దాదాపు 200 కేసుల్లో కోర్టులు తప్పు పట్టినా జగన్ కు కనువిప్పు కలగలేదు. అట్టి కనువిప్పు కలిగితే సైకోలు సీరియల్ హత్యలు చేయరు. జగన్‌ది అదే ధోరణి.

5. అబద్ధాలు, అతిశయాలు, అసత్యాలు సైకోల నైజం :
పాదయాత్రలో ముద్దులతో మురిపించి ముఖ్యమంత్రి అయ్యాక జగన్ రెడ్డి ఎన్నో హామీలకు తిలోదకాలిచ్చాడు. అమరావతిని రాజధానిగా సమర్థించి మూడుముక్కలాటకు దిగజారాడు. చేస్తున్నది గోరంతైనా పేదలకెంతో చేస్తున్నానని అతిశయోక్తులు, అసత్యాలు వెన్నతోపెట్టిన విద్యలా వల్లెవేస్తున్నాడు.

6. జవాబుదారీతనం లేనివారే సైకోలు :
రూ.7 లక్షల కోట్ల కు పైగా ఇప్పటివరకు అసత్యాలతో అప్పులు ఎందుకు చేశాడో, దేనికి వాడాడో ప్రజలకు జగన్ రెడ్డి చెప్పడు. టీడీపీ ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన 3 లక్షల టిడ్కో ఇళ్లను మూడున్నరేళ్లుగా వారికి ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పడు. గతంలోనే అప్పులు ఎక్కువ అని నిస్సిగ్గుగా పరనింద.

జగన్ రెడ్డి ఎందుకు సైకో అయ్యాడు...?
సైకోల 6 లక్షణాలకు జగన్ రెడ్డి ఎలా ప్రతీకో చూశాము.

7. ఇతరులపై ఆధిపత్య కాంక్ష - నియంతృత్వ ధోరణి :
అందరూ తనకు లోబడి దాసోహం అనాలని జగన్ తపన. మంత్రుల మాటకు విలువలేదు. ఎమ్మెల్యేలకు అపాయింట్‌మెంట్ లేదు. ప్రజలకు అందుబాటులో ఉండడు. తనమాటే చట్టం అనే ధోరణి. తాడిత, పీడిత వర్గాలు, ప్రతిపక్ష పార్టీలు కూడా ఇలాగే నడుచుకోవాలన్న నీచత్వం.

(చివరి భాగం రేపటి సంచికలో)

WATCH

LISTEN

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రజావాణి



కామంతో కాళ్ళు నాకావ్ అనుకున్నా. కానీ పేటీఎం డబ్బుకోసం ఏమైనా నాకుతావని ఊహించలేదు. అర్‌బిపి, ఆర్‌జీవి. కంగ్రాట్స్ జగన్‌రెడ్డి

– బుద్దా వెంకన్న, మాజీ ఎంఎల్‌సీ

## ఏమన్నారంటే



### బడుగులకు రాజ్యాధికారం దక్కిన రోజు: అచ్చెన్నాయుడు

సమాజంలో ఛీత్కారానికి గురవుతున్న బడుగులకు రాజ్యాధికారం దక్కిన రోజు అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం తాకట్టు పెట్టే పరిస్థితుల్లో పార్టీ పెట్టిన 9నెలల్లో అధికారంలోకి వచ్చిన రోజు, తెలుగునాట రామ రాజ్య స్థాపనకు నాంది పలికిన రోజు 9-1-83 అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పేదరికం పెరిగిపోయిందన్నారు. పేదిరకం లేని సమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ ఆశయానికి జగన్ గండికొట్టారన్నారు. జగన్‌ను గద్దె దింపటమే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అన్నారు.



### వైసిపిని గద్దె దించడమే ఎన్టీఆర్‌కు నివాళి: ఆనందబాబు

అరాచకపాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న వైసిపిని గద్దె దించడమే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. చరిత్ర తిరగరాసిన చారిత్రక పురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. నటుడిగా తెలుగువారిలో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ పార్టీ పెట్టిన 9 నెలల్లోనే తెలుగువారి ఆత్మగౌరవం నిలబడేలా విజయం సాధించారన్నారు. అనేక సంక్షేమాలు ఎన్టీఆర్ ద్వారానే వచ్చాయన్నారు. తెలుగు జాతి విచ్ఛిన్నం చేయడానికి జగన్ కుట్ర పన్నారన్నారు. కులాల, ప్రాంతాల మధ్య చిచ్చులు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. జగన్‌ను గద్దె దింపితే తప్ప తెలుగు జాతికి స్థానం ఉండదన్నారు.



### ధరల దరువు ఇంకెన్నాళ్లు జగన్: అనిత

నిత్యావసరాల ధరల దరువు ఇంకా ఎంతకాలమని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో మూడున్నరేళ్ల కాలంలో సైకో పాలన నడుస్తుందని దేశంలో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. జగన్‌కు ఓటే వేసిన పేదవాడు చివరకు గంజి తాగే పరిస్థితి లేదన్నారు. నిత్యావసర వస్తువులు పట్టుకుంటే షాక్ కొట్టే స్థితిలో రేట్లు ఉన్నాయన్నారు. పండగనాడు కూడా పస్తులుండే పరిస్థితిని జగన్ తీసుకొచ్చారని విమర్శించారు. మంత్రి అంబటిపై తనదైన శైలిలో నిప్పులు చెరిగారు. 175 సీట్లు వస్తాయి అని చెప్పేవారికి చంద్రబాబును చూస్తే ఎందుకు భయపడాల్సి వస్తుందన్నారు.



### త్వరలో జగన్ చీకటి పాలనకు అంతం: మాజీ మంత్రి జవహర్

టిడిపి- జనసేన కలయికతో జగన్ చీకటి పాలనకు అంతం కలుగుతుందని మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ అన్నారు. పొత్తుతోనే రాష్ట్రానికి వెలుగు వస్తుందన్నారు. పవన్, చంద్రబాబును కలిస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుందన్నారు. మంత్రులు రాష్ట్రానికి భారంగా ఉన్నారన్నారు. మంత్రి రోజా నోరు అదుపు తప్పి మాట్లాడుతుందన్నారు. ప్రజలు ఈ రాష్ట్రానికి ఏది మేలని భావిస్తే వారినే ఆశీర్వదిస్తారు. రాష్ట్రం అరాచకంగా మారటం ప్రజలు చూడలేక పోతున్నారన్నారు. ప్రజలను కాపాడే బాధ్యతతోనే బాబు-పవన్ కలిసి చర్చించారన్నారు. ప్రజలకు విముక్తి కలిపించాలనేదే మా అజెండా అన్నారు.

## ఎన్ టి ఆర్ పిలుపే ఓ ప్రభంజనం



రండి కదలిరండి ఆయన పిలుపే ఓ ప్రభంజనం. తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలలకే కాంగ్రెస్ పీడిత పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించిన ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు. ఆయన ఇదే రోజున మొదటి సారి కాంగ్రేసేతర ముఖ్యమంతిగా ప్రమాణం చేసి 40 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఆ మహానుభావుణ్ణి స్మరించుకుందాం. తెలుగువాడి ఉనికి కోసం జీవితాంతం కృషిచేసి ప్రపంచ గుర్తింపు పొందిన ఎన్.టి.ఆర్. వెండితెర ఇలవేల్పుగా ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం పొందారు. సినీ అగ్రనటునిగా విపత్తుల సమయంలో జోలిపట్టి ప్రజలను ఆదుకున్నారు. అప్పటి ప్రభుత్వాలకు ఆర్థిక సహకారం అందించారు. అలాంటి మనసున్న గొప్ప నటుడిని, రాజకీయాల్లోకి వచ్చాక తారక రామునిగా భావించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పీఠంపై తెలుగుదేశం అధినేతను చరిత్ర పుటల్లో గుర్తుపెట్టుకొనే విధంగా అనతి కాలంలోనే కూర్చోబెట్టారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీల కోసం ఎన్.టి.ఆర్. స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రస్థానంలో పేదప్రజలు గుర్తు పెట్టుకునే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది. పేదవానికి పట్టెడు అన్నం పెట్టె కిలో 2. రూపాయల బియ్యం, జనతా వస్త్రాలు, పక్క గృహాలు,50. రూపాయలకే రైతుకు విద్యుత్, తెలంగాణాలో పేదలను పీడించే పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు. ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకొచ్చేందుకు మండల వ్యవస్థ, మహిళలకు ఆస్తిలో హక్కు, మహిళా రిజర్వేషన్లు, యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేశారు. చట్ట సభల్లో విద్యావంతులకు అధిక సంఖ్యలో పెద్దపీట వేశారు. మరి ముఖ్యంగా సమాజంలో సగభాగం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్ కల్పింది బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. 1983, 1985 సంవత్సరాల్లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.టి. ఆర్. 1994లో మూడవసారి ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఘనమైన మెజారిటీని టీడీపీ సాధించింది. అంతటి ఘనత సాధించిన చండశాసనుడు ఎన్.టి.ఆర్. అలాంటి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. ఎన్.టి.ఆర్. చూపిన బాటలోనే నడుస్తూ టీడీపీ ని, తెలుగుజాతిని కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నారు. అలాంటి నాయకునికి ప్రజలు, కార్యకర్తలు వెన్నుదన్నుగా నిలవాలి. తెలుగుజాతిని, తెలుగుదేశం పార్టీని కాపాడుకోవాలి. రాష్ట్ర అభివృద్ధికి , తెలుగుజాతి అభివృద్ధికి బాటలు వెయ్యాలి. అద్భుత, అఖండ విజయాలు ఎన్నికల్లో సాధించి అన్న ఎన్.టి.ఆర్. ఆత్మకు శాంతి చేకూర్చాలి.

మీలో ఒక్కడిని, శ్రేయోభిలాషి
నందమూరి రామకృష్ణ

## అన్నదాతలను దోచేశారు..!

### అడ్డగోలు నిబంధనలతో దళారులు, మిల్లర్లు దోపిడీ




అమ్మబోతే అడవి కొనబోతే కొరివి.. అన్న చందాన అన్నదాతల పరిస్థితి ఉంది. ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటను రక్షించుకున్నా.. దళారులు, మిల్లర్ల దోపిడీ నుంచి తప్పించుకోలేకపోతున్నారు. వీరికి అధికార పార్టీ నాయకుల అండదండలుండటంతో రైతులు కనీసం ప్రశ్నించలేకపోతున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ధాన్యం విక్రయాల్లో ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా రోడ్లపై ఆరబెట్టి రవాణా చేశాక ఆర్బీకేల్లో వచ్చిన తేమ శాతానికి నాలుగైదు పాయింట్లు ఎక్కువ చూపి అన్నదాతలను అందినంత దోచుకుంటున్నారు. నిమిషాల్లో కోతేసిన తూకానికి సరిపడా నగదు చెల్లించాలంటూ కన్నెర్ర జేయడంతో దళారులను, వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి మిల్లర్లకు ఎదురు చెల్లిస్తున్నామని అనేకమంది అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఏ రైతు నుంచి చూసినా 75 కిలోల బస్తాకు మూడు నుంచి ఆరు కిలోల వరకు తూకంలో కోత విధించారు. ఈ లెక్కన ఎంత లేదన్నా తేమశాతం పేరుచెప్పి రైతుల నుంచి రూ.అర కోటికి పైగా దోచుకున్నట్లు అంచనా. దళారులు మిల్లర్లు చేస్తున్న లూటీ అంతా అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే జరుగుతుండటంతో అధికారులు కూడా నోరు మెదపలేకపోతున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/



సాధారణంగా నెలలు నిండుతున్న గర్భిణీలకు ఆహార కోరికలు పెరుగుతాయి. ఇది చలికాలం. సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం కాబట్టి గర్భిణీ స్త్రీలు ఈ చలికాలంలో మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి.

# చలికాలంలో గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే



చలికాలంలో ఆరోగ్యం విషయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఏదో ఒక అనారోగ్య సమస్య వస్తుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు చలికాలంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. గర్భిణీ స్త్రీలలో మామూలుగానే రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటుంది. ఇందుకు చలికాలం తోడైతే ఇమ్యూనిటీ సిస్టమ్ మరింత వీక్ అయిపోతుంది. దాంతో రకరకాల వైరస్‌లు, ఇన్ఫెక్షన్లు తీవ్రంగా ఇబ్బంది పెడతాయి. అందుకే రోగ నిరోధక శక్తిని పెంచుకునేందుకు మంచి ఆహారం తీసుకోవాలి. సిట్రస్ ఫ్రూట్స్, నట్స్, డ్రై ఫ్రూట్స్, పాలు, పాలు పదార్థాలు, గుడ్లు, చేపలు, ఆకుకూరలు డైట్‌లో చేర్చుకుంటే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. అలాగే చలికాలంలో కొందరు నీటిని తాగడం తగ్గించేస్తారు. ముఖ్యంగా గర్భిణీలు సరిగ్గా నీటిని తీసుకోకుంటే డీహైడ్రేషన్ ఏర్పడి తల్లితో పాటు కడుపులోని బిడ్డ కూడా రిస్క్‌లో పడుతుంది. చలికాలంలో గర్భిణీలు పాలల్లో కుంకుమ పువ్వు కలిపి తీసుకోవాలి. తద్వారా శరీర ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఏర్పడకుండా ఉంటాయి. చలికాలంలో వ్యాయామాలు చేయాలంటే ఎవరికైనా బద్ధకంగానే ఉంటుంది. కానీ కడుపులోని బిడ్డ ఎదుగుదల బాగుండాలంటే గర్భిణీలు ఖచ్చితంగా వ్యాయామాలు చేయాలి. ముఖ్యంగా వాకింగ్, ప్రాణాయామం వంటి వ్యాయామాలను చేయడం వల్ల అనేక సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఇక గర్భిణీ స్త్రీలు ఏవి పడితే అవి కాకుండా చలికాలానికి అనుగుణంగా దుస్తులు ధరించాలి. చర్మానికి రెగ్యులర్‌గా మాయిశ్చరైజర్ అప్లై చేసుకోవాలి. తద్వారా చర్మం పొడి బారడం, దురదలు వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి.

హెల్త్ డెస్క్

## ఉల్లినీళ్లతో జలుబు, దగ్గు నుంచి ఉపశమనం

జలుబు, దగ్గు నుంచి రక్షణ కోసం సహజ పరిష్కారంగా ఉల్లినీళ్లు ప్రయత్నించమంటున్నారు నిపుణులు. రెండు పచ్చి ఉల్లిపాయల్ని చిన్న ముక్కలుగా తరిగి, ఒక స్టీలు గిన్నెలో ఉంచండి. దానికి లీటరుపైగా నీళ్లు చేర్చి ఒక గంట వదిలేయండి. తర్వాత ఆ నీటిని తాగితే సరి. లేదూ ఆ మిశ్రమాన్ని రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి, మరుసటి రోజు చల్లదనం తగ్గాకైనా తీసుకోవచ్చు. ఉల్లిలో సల్ఫర్ అధికం. ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గించడంలో సాయ పడుతుంది. అలా జలుబు, దగ్గు తగ్గుతాయి. అయితే దీన్ని రుజువు చేసే శాస్త్రీయ ఆధారాలైతే లేవు. దీనివల్ల శరీరానికి మేలే కానీ సైడ్ ఎఫెక్ట్స్ ఏమీఉండవు. పైగా ఇన్‌ఫ్లమేషన్, నొప్పి వంటివి తగ్గించడంలో ఉల్లి బాగా సాయపడుతుంది. కాబట్టి, జలుబుకు వ్యతిరేకంగానూ పని చేస్తుందంటారు నిపుణులు.

# అధిక పోషకాలు అందించే 'చిక్కుడు'



చిక్కుడుకాయలో దొరికే పోషకాల గురించి తెలిస్తే ఎవరూ తినకుండా మానరు. అందుకే చిక్కుళ్లను పోషకాల గని అని అంటారు. వీటిల్లో పీచు అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గించి గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు రాకుండా చూస్తుంది. దాంతో అధిక బరువు తగ్గుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది. హైబీపీ అదుపులోకి వస్తుంది. శరీరంలో రక్త సరఫరా సజావుగా జరుగుతుంది. మధుమేహం ఉండేవారు చిక్కుళ్లని ఆహారంలో చేర్చుకుంటే షుగర్ స్థాయి అదుపులో ఉంటాయి. వీటిల్లో ఐరన్, కాల్షియం అధికంగా ఉంటాయి. రక్తహీనతతో బాధపడేవారు చిక్కుడు గింజలతో చేసిన కూరలు తింటే మంచిది. వీటిల్లోని కాల్షియం ఎముకలను దృఢంగా మారుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం ఇది. మనలో రోగ నిరోధకశక్తిని పెంచుతుంది. చిక్కుడు గింజల్లో ఫోలేట్ పుష్కలంగా ఉంటుంది. ఇది గర్భస్థ శిశువు అవయవాలు, మెదడు అభివృద్ధి చెందడానికి ఉపకరిస్తుంది. గర్భం ధరించిన తొలినాళ్లలో చిక్కుడు కాయలు తింటే శిశువుకి న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్స్ రాకుండా ఉంటాయి.

ఆరోగ్య చిట్కాలు

1 చలికాలంలో ఉదయం పూట వాకింగ్ చేయడం మంచిది. చలితీవ్రత ఎక్కువగా ఉంటే కనీసం 7-8 గంటల ప్రాంతంలో అయినా నడక కొనసాగించాలి. వాకింగ్ దివ్య ఔషధంగా మారుతుంది.



2 చలికాలంలో వాహనాలపై వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలి. శరీరం మొత్తం కప్పుకునేలా చేసుకుంటేనే చలి నుంచి రక్షించుకోవచ్చు స్వెటర్లు, చేతులకు గ్లౌజులు ధరించాలి.



3 శీతాకాలంలో చర్మానికి మాయిశ్చరైజ్ కోల్డ్ క్రీములు రాసుకుంటే ఫలితం ఉంటుంది. ఎందుకంటే చర్మం పేలిపోయి కనిపిస్తుంది. మనం వాడే సబ్బులలో సున్నం శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. స్నానానికి గోరువెచ్చని నీటిని ఉపయోగించాలి. శీతల పానీయాలకు దూరంగా ఉండటమే శ్రేయస్కరం.



చైతన్యరథం
https://www.telugudesam.org/



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనుల నివేదికల్లో లెక్కలకు, వాస్తవ లెక్కలకు పొంతన లేకుండా ఉన్నాయి.ఇళ్ల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.
-కిషన్‌రెడ్డి, కేంద్ర పర్యాటక మంత్రి



# అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్, కొత్త మలుపు తిరిగిన వివాదం

తమిళనాడు గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదం సోమ వారం కొత్త మలుపు తిరిగింది. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశంలో గవర్నర్ ప్రసంగంలో కొన్ని భాగాలను చదవకుండా దాటవేయడంతో ఈ వివాదం అసెంబ్లీలో కూడా ప్రతిబింబించింది. గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీలో ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగంలో కొన్ని భాగాలను దాటవేయడంతో బయట ఏం మాట్లాడినా సభ రికార్డుల నుంచి మినహాయించాలని ముఖ్యమంత్రి తీర్మానం చేయడంతో సోమవారం అధికార డీఎంకే, రాజ్‌భవన్‌ల మధ్య వాగ్వాదం కొత్త స్థాయికి చేరుకుంది. అనంతరం అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేశారు. రవి ప్రసంగంపై స్టాలిన్ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించారు. రవి వెంటనే సభ నుండి నిష్క్రమించారు. ఇలాంటిది బహుశా అసెంబ్లీ చరిత్రలో మొదటిసారి జరిగింది. గవర్నర్ దాటవేత పదాలలో 'ద్రవిడియన్ మోడల్' కూడా ఉన్నాయి. కొన్ని అంశాలపై ఆయన స్వయంగా మాట్లాడారు. అధికార డీఎంకే, మిత్రపక్షాలకు చెందిన ఎమ్మెల్యేలు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నేపథ్యంలో రవి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్‌లను నియమించడానికి గవర్నర్ అధికారాలను క్లిప్ చేయడం అసెంబ్లీ ఆమోదించిన 21 బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. రవికి వ్యతిరేకంగా అసెంబ్లీలో క్విట్ తమిళనాడు నినాదాలు మిన్నంటాయి.

దారుణం

## సాయుధ దొంగల కాల్పుల్లో కానిస్టేబుల్ మృతి

జలంధర్ జిల్లాలో నలుగురు సాయుధ దొంగలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పంజాబ్ పోలీసు కానిస్టేబుల్ మరణించినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. దీప్ సింగ్ బజ్వా (28) కానిస్టేబుల్ ఫగ్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్ అమందీప్ నహర్ గన్‌మన్ అని వారు తెలిపారు. ఫిలింనగర్ సబ్ డివిజన్ పరిధిలోని కంగ్జాగీర్ గ్రామంలో ఈ ఘటన జరిగింది.



వినతి

## ఎంబిబిఎస్ ఇంటర్న్‌షిప్ కటాఫ్ తేదీ మార్చాలి!

ఎంబీబీఎస్ ఇంటర్న్‌షిప్‌లను పూర్తి చేయడానికి కటాఫ్ తేదీని మార్చి 31 తర్వాత పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు లేఖ రాసిన తర్వాత, జాతీయ వైద్య కమిషన్ ఈ విషయాన్ని చురుకుగా పరిశీలిస్తోంది. లేకపోతే ఇది దాదాపు 50వేల ఎంబీబీఎస్ విద్యార్థులను పరీక్షలకు అనర్హులుగా మారుస్తుంది.



తీవ్రత

## చలికి వణుకుతున్న ఉత్తర భారతం

ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో పొగమంచు కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతి చెందారు. సోమవారం ఉత్తర, వాయువ్య భారతదేశం అత్యంత చలిగా మారింది. ఢిల్లీలో వరుసగా ఐదవ రోజు చలిగాలుల పరిస్థితులు కనిపించాయి. పొగమంచు కారణంగా దృశ్య మానత కేవలం 25 మీటర్లకు తగ్గింది. ఢిల్లీలో చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంది.

ఊరట

## వీడియోకాన్ గ్రూప్ రుణం కేసులో కొచ్చర్ దంపతులకు బెయిల్



ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో, ఎండీ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌లకు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఐసిఐసిఐ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌లను విడుదల చేయాలని బాంబే హైకోర్టు ఆదేశించింది. ఐసిఐసిఐ బ్యాంక్ మోసం కేసులో వారి అరెస్టు చట్టవిరుద్ధమని పేర్కొంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 41ఎ (పోలీసు అధికారి ముందు హాజరు నోటీసు) ప్రకారం అరెస్టు చేయలేదని న్యాయమూర్తులు రేవతి మోహితేరే, పికె చవాన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది. లక్ష రూపాయల పూచీకత్తుపై విడుదల చేయాలని ఆదేశించింది.

నేరమే!

## లూథియానా కోర్టు పేలుళ్ల కేసులో చార్జిషీట్ దాఖలు

2021 డిసెంబర్‌లో లూథియానా కోర్టు కాంప్లెక్స్ పేలుళ్లకు సంబంధించి దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) చార్జిషీట్ దాఖలుచేసింది. పాకిస్థాన్‌కు చెందిన స్మగ్లర్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తిం చింది. అతని నెట్‌వర్క్ ద్వారా ఇంప్రూవైజ్డ్ పేలుడు పరికరం దేశంలోకి వచ్చిందని పేర్కొంది. పాక్‌కు చెందిన నిషేధిత అంత ర్జాతీయ సిక్కు యూత్ ఫెడరేషన్ చీఫ్ లఖ్‌బీర్ సింగ్ రోడే పేలుడుకు సూత్రధారిగా ఉన్నట్లు ఏజెన్సీ పేర్కొంది. 2021 డిసెం బర్ 23న ఘటనలో జరిగింది.

ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/

> మా ప్రజలపై మరింత భారం మోపలేను. ఐఎంఎఫ్ చీఫ్‌కు చెప్పాను. ఆర్థిక సాయంపై చర్చల కోసం ఐఎంఎఫ్ ప్రతినిధి బృందాన్ని పాక్‌కు పంపాలని కోరాను.
>
> \- షెహబాజ్, పాకిస్థాన్ ప్రధాని





LISTEN

ప్రస్తుతం బ్రిటన్‌ను ద్రవ్యోల్బణం సమస్య తీవ్రంగా వేధిస్తోంది. దాన్ని అదుపు చేయలేకపోతే ఆ ప్రభావం కచ్చితంగా సునాక్ ప్రభుత్వంపై పడుతుంది.

# ఓటమి అంచున సునాక్

## తాజా సర్వేలో కన్జర్వేటివ్‌లకు షాక్!

బ్రిటిష్ ప్రధాన మంత్రి రిషి సునాక్ భవిష్యత్తు ఆశాజనకంగా కనిపించడం లేదు. ఆయన గత యేడాది అక్టోబర్‌లోనే లిజ్ ట్రస్ రాజీనామా చేయడంతో ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించారు. 2025లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆయన విజయం అంత తేలికకాదని ఒక సర్వేలో తేలింది. ఆయనే కాకుండా ఆయన మంత్రివర్గంలోని దాదాపు 15 మందిపై బ్రిటన్ ఓటర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొందని సర్వేలో తేలింది.

ది ఇండిపెండెంట్ వార్తాపత్రికల్లో వచ్చిన సమాచారం ప్రకారం, 2024లో జరగనున్న ఎన్నికల్లో ఓటమి పాలయ్యే వారిలో ప్రధాని సునాక్, ఉప ప్రధాన మంత్రి డొమినిక్ రాబ్, ఆరోగ్య కార్యదర్శి స్టీవ్ బార్క్లే సహా సీనియర్ టోరీ ఉన్నారు. ఇంకా ఈ జాబితాలో విదేశాంగ మంత్రి జేమ్స్ క్లీవర్లీ, రక్షణ మంత్రి బెన్ వాలెస్, వాణిజ్య మంత్రి గ్రాంట్ షాప్స్, కామన్స్ లీడర్ పెన్నీ మోర్డాంట్, ఎన్విరాన్‌మెంట్ మంత్రి థెరిస్ కాఫీ కూడా ఉన్నారు. ఐదుగురు కేబినెట్ మంత్రులు, జెరెమీ హంట్, సుయెల్లా బ్రవర్‌మన్, మైఖేల్ గోవ్, నదీమ్ జవాబి మరియు కెమీ బడెనోచ్ మాత్రమే విజయం సాధించే అవకాలున్నాయని పోల్ అభిప్రాయపడింది. ప్రస్తుత క్యాబినెట్‌లోని ఇతర టోరీ ఎంపీలందరూ లేబర్‌కు తమ సీట్లు కోల్పోయే ప్రమాదం ఉంది. గత దశాబ్దాలుగా ఎదురులేకుండా విజయాలను సాధిస్తున్న స్థానాల్లో కన్జర్వేటివ్ పార్టీ కనీసం పది స్థానాల్లో లేబర్ పార్టీకి విజయావకాశాలున్నాయని సర్వే పేర్కొంది. సర్వే ప్రకారం, సునాక్ మంత్రివర్గంలోని వారంతా దాదాపు ఓటమి దిశలో ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో అనిశ్చితి ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశాలున్నాయని సర్వేలో తేలింది. వీరిలో అధికులు లేబర్ పార్టీవైపు చూస్తున్నారట. గతంలో కంటే టోరీలకు (కన్జర్వేటివ్) లేబర్ పార్టీ మెరుగ్గా ఉంది. ఓటింగ్ శాతం పెరిగేకొద్దీ లేబర్ల విజయావకాశాలు ఆ మేరకు పెరుగుతాయని సర్వే చెప్పింది.

కాల్పులు

### తెరుచుకున్న చైనా సరిహద్దులు

రాకపోకలపై ఉన్న నిషేధాన్ని తొలగించడంతో గత మూడేళ్లుగా తమ ఇళ్లకు దూరంగా ఉన్న చైనీయులతో సరిహద్దుల్లో సందడి పెరిగింది. తమ ఇళ్లకు, కుటుంబాలకు గత మూడేళ్ల నుంచి కోవిడ్ ఆంక్షల వల్ల దూరంగా ఉన్న వారు ఎంతో ఆనందంగా సరిహద్దులు దాటారు.



### సెర్బియా ప్రతిపాదనలకు తిరస్కృతి

కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య విడిపోయిన ప్రావిన్స్‌కు తిరిగి రావడానికి తమ భద్రతా దళాలను అనుమతించాలన్న సెర్బియా డిమాండ్‌ను కొసావోలోని నాటో నేతృత్వంలోని శాంతి పరిరక్షకులు తిరస్కరించారని సెర్బియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ తెలిపారు. నాటో కూటమి బాంబు దాడి తరువాత సెర్బియా సైన్యం, పోలీసులను భూభాగం నుంచి బలవంతంగా బయటకు పంపారు.

### తొలి మహిళా సిక్కు న్యాయమూర్తి ప్రమాణస్వీకారం

భారత సంతతికి చెందిన మన్‌ప్రీత్ మోనికా సింగ్ హారిస్ కౌంటీ జడ్జిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె అమెరికాలో మొదటి మహిళా సిక్కు న్యాయమూర్తి. హ్యూస్టన్‌లో పుట్టిన ఆమె తన భర్త, ఇద్దరు పిల్లలతో బెల్లయిర్‌లో నివసిస్తున్నారు. టెక్సాస్‌లోని లా నంబర్ 4లో హారిస్ కౌంటీ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా ఆమె శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె తండ్రి 1970లో అమెరికాకు వలస వచ్చారు.



> అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రాన్ని మరిన్ని తుపాన్లు అతలాకుతలం చేయనున్నాయని వాతావరణ సంస్థ హెచ్చరించింది. ప్రస్తుతం ఈ రాష్ట్రంలోని ఉత్తర భాగం, శాన్ ఫ్రాన్సిస్కో బే ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో శక్తిమంతమైన తుపాన్లు రావొచ్చని అధికారులు తెలిపారు.

నియామకం

### ఎన్నారై టీడిపి కమిటీ నియామకం

ఎన్నారై టీడిపి చార్లెట్ (యూఎస్ఏ) ఎగ్జిక్యూటివ్ కమిటీని నియమించినట్లు తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలియజేశాడు. కమిటీ అధ్యక్షుడిగా రమేష్ ముక్కుళ్ల, ఉపాధ్యక్షుడిగా నాగ పంచుమర్తి, ప్రధాన కార్యదర్శిగా సతీష్ నాగభైరవ, కోశాధికారిగా బాలాజీ తాతినేని, రీజనల్ కౌన్సిల్ రిప్రజెంటేటివ్‌గా మాధురి ఏలూరిని నియమించినట్టు ఆయన తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం

"ఈ క్షణం కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నాం. త్వరలో మా సినిమా రిలీజ్ కానుంది. గుణశేఖర్ మీద గౌరవంతో ఓపిక లేకపోయినా బలం మొత్తాన్ని కూడబెట్టుకుని హాజరయ్యాను."

– సమంత, హీరోయిన్








3

'కేజీయఫ్ చాప్టర్3' కోసం 2025 వరకు ఎదురుచూడాల్సిందేనని అంటున్నాయి సినీవర్గాలు. దీనికి సంబంధించి ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతుంది.

## రూమర్స్‌కు చెక్ పెట్టిన సాయిపల్లవి

హీరోయిన్ సాయిపల్లవి గురించి ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో చాలా రూమర్స్ వస్తున్నాయి. ఈ ముద్దుగుమ్మ సినిమాలకు గుడ్‌బై చెప్పి, డాక్టర్‌గా స్థిరపడడానికి హాస్పిటల్ నిర్మించే పనిలో ఉందనే వార్త హల్‌చల్ చేస్తోందని వస్తున్న రూమర్స్‌కు సాయిపల్లవి చెక్ పెట్టింది. 'ప్రేమమ్ సినిమాతో నా సినీప్రయాణం మొదలైంది. ఆ చిత్రంలో నేను చేసిన పాత్రకు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అయ్యారు. నా పేరు చెప్పగానే గుర్తొచ్చే పాత్రల్లో అది ఒకటి. నేను ఎంబిబిఎస్ చదివినా నటిని కావాలనుకున్నాను. నా నిర్ణయానికి మా తల్లిదండ్రులు ఎప్పుడూ అడ్డు చెప్పలేదు. నేను నటించిన సినిమాలు ప్రేక్షకులకు నచ్చాలని అనుకుంటాను. నా పాత్రలు వాళ్లకి ఎప్పటికీ గుర్తుండాలని భావిస్తాను. మంచి కథలు ఉంటే ఏ భాషలో అయినా నటించడానికి నేను సిద్ధంగా ఉన్నాను' అంటూ తన సినిమాల గురించి వస్తున్న రూమర్స్ కొట్టిపారేసింది ఈ బ్యూటీ.




## పదకొండు భాషల్లో విజువల్ వండర్ హనుమాన్ మూవీ

'అ!' సినిమాతో సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చిన ప్రశాంత్ వర్మ మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత 'కల్కి', 'జాంబిరెడ్డి' వంటి వరుస విభిన్న చిత్రాలతో ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకున్నాడు. ప్రస్తుతం ఆయన యంగ్ హీరో తేజసజ్జాతో 'హనుమాన్' అనే సూపర్ హీరో చిత్రాన్ని చేస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటుంది. ఇప్పటికే చిత్రబృందం రిలీజ్ చేసిన పోస్టర్‌లు, టీజర్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించింది.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి వన్డే మ్యాచ్ జనవరి 10న జరగనుంది.



## 'రికార్డుల్లో నీ పేరు ఉండటం కాదు నీ పేరు మీదే రికార్డ్స్ ఉంటాయి'

సీనియర్లు లేకుండానే టీ20 సిరీస్‌లో అదరగొట్టిన భారత్ శ్రీలంకతో వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. నేడు జరిగే తొలివన్డేలో రోహిత్‌శర్మ, కోహ్లీలతో కూడిన జట్టు ఆడనుంది. ఈ నేపథ్యంలో కోహ్లీ ఎంట్రీపై 'స్టార్ స్పోర్ట్స్ తెలుగు' తనదైన శైలిలో స్పందించింది. 'వాల్తేరు వీరయ్య' లోని డైలాగ్‌ను కోహ్లీకి అన్వయించింది. 'రికార్డుల్లో నా పేరు ఉండటం కాదు.. నా పేరు మీదే రికార్డ్స్ ఉంటాయి. కింగ్ కోహ్లీ బ్యాక్ ఇన్ యాక్షన్' అని దిరు పోస్టర్‌లో కోహ్లీని చేర్చి పోస్టు చేసింది. ఈ ఫొటో ప్రస్తుతం అభిమానులను ఆకట్టుకుంటోంది.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా × శ్రీలంక
(మ.1.30 నుండి)

## ఆసీస్, సౌతాఫ్రికా మూడో టెస్టు డ్రా
# భారత్ ఫైనల్ చేరాలంటే

ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మూడో (చివరి) టెస్ట్ సిరీస్ డ్రా ముగిసింది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా విజయం సాధిస్తే డబ్ల్యూటీసీ ఫైనల్‌లో బెర్తు ఖరారు చేసుకునేది. డ్రా కావడంతో దక్షిణాఫ్రికా డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో ఇంకా ఉంది. ఆసీస్ ఫైనల్ బెర్తు ఖాయం చేసుకోవాలంటే ఫిబ్రవరి-మార్చి మధ్య భారత్‌తో జరిగే నాలుగు టెస్టుల సిరీస్ (బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ) వరకు వేచి ఉండాల్సిందే. ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని భారత్ 3-1 లేదా 3-0 తేడాతో గెలిస్తే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా వరుసగా రెండోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుతుంది. ఈ నాలుగు టెస్టుల సిరీస్ స్వదేశంలో జరుగుతుండటం భారత్‌కు కలిసొచ్చే అంశం. ఒకవేళ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఘోరంగా ఓడిపోతే ఫైనల్ చేరే అవకాశాలు దెబ్బతింటాయి. ఈ సిరీస్‌ని టీమ్‌ఇండియా 2-1 తేడాతో కోల్పోయినప్పటికీ డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలున్నాయి. అది ఎలాగంటే ఈ ఏడాది మార్చిలో శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల్లో న్యూజిలాండ్ ఒక మ్యాచ్‌ని డ్రా చేసుకోవాలి లేదా గెలవాలి. దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల్లో వెస్టిండీస్ ఒక మ్యాచ్ గెలిచినా లేదా డ్రా చేసుకున్నా టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరుకుంటుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో (75.56) విజయాల శాతంతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా (58.93) శాతంతో భారత్ రెండో ప్లేస్‌లో ఉంది. శ్రీలంక (53.93), సౌతాఫ్రికా (48.72) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ సమీకరణాల బట్టి చూస్తే ఆసీస్, భారత్ మధ్యే డబ్ల్యూటీసీ ఫైనల్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.








బ్రిటీష్‌కాలం నాటి చట్టాలు తెచ్చారు. ఈ జీవోలతో ప్రతిపక్షాలను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు, పవన్ కలవడం ఇది తొలిసారి కాదు. నిధులను పక్కదారి పట్టిస్తూ నీతులు చెబుతున్నారు.

– అశోక్ గజపతిరాజు, కేంద్ర మాజీ మంత్రి

# సర్పంచ్‌ల డిమాండ్లను పరిష్కరించాలి: వైవిబి



తమ న్యాయబద్ధమైన 12 డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ నేతృత్వంలో పంచాయతీ రాజ్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు కట్టవద్దని, క్లాప్ మిత్రాలు జీతాలు చెల్లించవద్దని సర్పంచులను కోరారు. గ్రామ సచివాలయాల పేరుతో ఎమ్మెల్యేలకు ఇస్తున్న రూ.20లక్షలు గ్రామ పంచాయతీలకే ఇచ్చి వారి ద్వారానే అభివృద్ధి జరిగేటట్టు చూడాలని వారు కోరారు. గ్రామ సచివాలయాలను పంచాయతీలు, సర్పంచ్‌ల ఆధీనంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచ్‌ల కంటే వలంటీర్లకే ఎక్కువ అధికారం ఉండడం సిగ్గుగా ఉందన్నారు.



## కాకాణి ఫైలు చోరీ కేసులో పోలీసుల అబద్ధాలు: సోమిరెడ్డి

నెల్లూరు కోర్టులో కాకాణి కేసు ఫైలు చోరీ ఘటన న్యాయవ్యవస్థకే ప్రతిష్టాత్మకమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.
దేశ చరిత్రలోనే అరుదైన ఈ కేసులో సీబీఐ న్యాయం చేస్తుందని తాను నమ్ముతున్నానని అన్నారు. 17 కోర్టులు,15 వేలకు పైగా ఫైళ్లు, పదుల సంఖ్యలో బీరువాలు. వాటిలో వందల సంఖ్యలో ఫైళ్లు ఉండగా గంజాయి తాగి రోడ్డు పక్కన నిద్రించే వాళ్లు కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసు ఫైలును మాత్రమే ఎత్తేశారని చెప్పడం అపహాస్యంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. సామాన్య మానవుడికి కూడా ఈ దొంగతనం ఎవరు చేయించారో స్పష్టంగా తెలిసిపోతుదన్నారు. కోర్టులో సాక్ష్యాధారాలను మాయం చేసిన వారు, చేయించిన వారు శిక్ష అనుభవించక తప్పదని, నెల్లూరులోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో సీబీఐ అధికారుల విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. చెన్నై నుంచి వచ్చిన సీబీఐ ఎస్పీ నిర్మలాదేవి, ఏఎస్పీ అనంతకృష్ణన్ నన్ను పిలిపించారు. గంట పది నిమిషాల పాటు తనతో మాట్లాడారని, కోర్టులో జరిగిన ఫైల్ దొంగతనం, నకిలీ డాక్యుమెంట్ల విషయంలో వారి అనుమానాలను నివృత్తి చేశానని అన్నారు. పాత ఇనుము దొంగతనానికి వచ్చిన వారు కుక్కల అరుపులకు, భయపడి కోర్టు భవనంలోకి వెళ్లి కాకాణి కేసు ఫైలు ఎత్తేశారని ఎస్పీ విజయరావు చెప్పడం వింతగా ఉందని అన్నారు.

## సంక్షిప్తం

### భయం

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిస్తే వైసిపి ఎందుకు భయపడుతుందో అర్థం కావడం లేదని టిడిపి నేత కలమట వెంకటరమణ వ్యాఖ్యానించారు.

### విరుద్ధం

జీవో నెం 1 రాజ్యాంగ విరుద్ధమని ఎంపీ రఘురామకృష్ణరాజు వ్యాఖ్యానించారు. దీనిపై ఎవరైనా కోర్టు కెళితే ఆ జీవో నిలవదని, సీఎంగా చేసిన నాయకుడిని అడ్డుకోవడం భావ్యం కాదన్నారు.

### ఆంక్షలు

14 ఏళ్ళు సీఎంగా ఉన్న చంద్రబాబు ఎమ్మెల్యేగా తన సొంత నియోజక వర్గంలో తిరగకుండా పోలీసులు అడ్డుకోవడం దారుణమని టిడిపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## క్రమశిక్షణ

సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు ఉంటుందని టిడిపి తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఎన్టీఆర్ అధికారం చేపట్టి 40 ఏళ్ళు పూరైన సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో కేక్ కట్ చేశారు. తెలంగాణలో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందోనని, ఎన్టీఆర్ నేర్పిన క్రమశిక్షణ అందరూ పాటించాలని ఆయన కోరారు.




LISTEN

సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదంతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ

ఘనత

## బడుగుల పాలిట దేవుడు ఎన్టీఆర్ : ప్రతిభా భారతి



ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనారిటీలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని మాజీ స్పీకర్ ప్రతిభా భారతి పేర్కొన్నారు. తెలుగువాడి కీర్తి పతాకను అంతర్జాతీయ స్థాయిలో ఎగుర వేసిన ఖ్యాతి ఎన్టీఆర్‌దేనని ఆమె పేర్కొన్నారు. ఆస్తిలో సమాన హక్కు కల్పించి మహిళసాధికారితకు నాంది పలికింది ఎన్టీఆర్‌యేనన్నారు. ఆయన స్థాపించిన టిడిపి అజరామరమై వెలుగుతోందన్నారు.

నిరసన

## జీవో నెం 1 వద్దు : గుంటూరులో నిరసన ర్యాలీ

జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గుంటూరు కలెక్టరేట్ ఎదుట యువజన, విద్యార్థి, ప్రజాసంఘాలు నిరసన ర్యాలీ నిర్వహించాయి. ఈ జీవోని తక్షణం రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, ఏఐవైఎఫ్ కార్యదర్శి వలి తదితరులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.







# వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారు

## వైసిపిపై చంద్రబాబు ధ్వజం

రాష్ట్రంలో అన్నీ వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబరు 1 పర్యవసానంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులుపై చర్చించేందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసానికి వెళ్లారు. అనంతరం వారిరువురూ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు మాట్లాడుతూ కుప్పంలో తన పర్యటనను అడ్డుకున్న వైసీపీ ప్రభుత్వం అంతకుముందు వైజాగ్, ఇప్పటం లలో పవన్ కళ్యాణ్ ను అడ్డుకున్నదని చెప్పారు. గుంటూరు జిల్లా ఆత్మకూరు, వైజాగ్, తిరుపతి పర్యటనలకు వెళ్ళిన సమయంలో తనను గతంలో ఎలా అడ్డుకున్నది చంద్రబాబు వివరించారు. రాజధాని ప్రాంతంలో రైతులకు సంఘీభావం తెలిపేందుకు వెళితే వైసీపీ కార్యకర్తలు దాడులు చేస్తే అప్పటి డీజీపీ వాటిని సమర్ధించారని చంద్రబాబు గుర్తుచేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పై ప్రశ్నిస్తే టిడిపి కార్యాలయంపైనే దాడిచేశారని చెప్పారు. రాజకీయ పార్టీలకు రాజకీయ విధానాలు వుంటాయి, కానీ వైసీపీ కి మాత్రం రౌడీయిజం, గూండాయిజం మాత్రమే వున్నాయని ఆయన విమర్శించారు. బ్రిటిష్ కాలంనాటి చట్టం తెరమీదకు తెచ్చి, దానికి వున్న చట్టబద్ధత ఏమిటో తెలియకుండా జీవో నంబరు 1 అనే నల్ల జీవో తెచ్చి ఆంక్షలు పెట్టారని చంద్రబాబు విమర్శించారు. 7సార్లు ఎంఎల్ఏ గా వున్న వ్యక్తి తన నియోజకవర్గానికి వెళితే అడ్డుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు, మూడు వేలమంది పోలీసులను పెట్టి కుప్పంలో తన పర్యటనను అడ్డుకున్నారని చెప్పారు. గతంలో తాను కుప్పంలో పర్యటించినప్పుడు 74 మందిపై కేసులు పెట్టారన్నారు. తాజా పర్యటనలో చివరకు పోలీసులే మహిళలపై హత్యాయత్నం కేసులు పెట్టారంటే పరిస్తితి ఏవిధంగా వుందో ఊహించుకోవాలన్నారు. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు. సిఎం, వైసీపీ నాయకులు సమావేశాలు పెట్టుకోవచ్చు కానీ, ప్రతిపక్షాలు పెట్టుకోకూడడా అని ఆయన ప్రశ్నించారు. కందుకూరు గుంటూరు ఘటనల వెనుక ప్రభుత్వ కుట్ర వున్నదని ఆయన ఆరోపించారు. ఆ సభలకు బందోబస్తు ఎందుకు పెట్టలేదు? సభలు, సమావేశాలు జరుగుతున్నప్పుడు బందోబస్తు ఇవ్వాల్సిన బాధ్యత పోలీసులది కాదా అని చంద్రబాబు ప్రశ్నించారు.ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో పోరాటం చేస్తామని ఆయన వెల్లడించారు. నల్లచట్టాలపై ప్రజాపోరాటం, న్యాయ పోరాటం చేయనున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ యాత్రలు చేయకూడదు, లోకేశ్ పాదయాత్ర చేపట్టకూడదు అనేది వైసీపీ ఆలోచనగా వున్నదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మీడియా, ప్రజాసంఘాలు సహా అందరూ కలసి రావాల్సిన అవసరం వుందని తెలిపారు. మీడియాకు రాసే స్వేచ్ఛ, రాజకీయ పార్టీల కు తిరిగే స్వేచ్ఛా వుంటేనే ప్రజల మనుగడ అని అందరూ గుర్తించాలని కోరారు. రాజకీయపార్టీల నేతలను వ్యక్తిగతంగా దూషించటమే రాజకీయమా? అని ప్రశ్నించారు. కుప్పంలో తనను వెనక్కు పంపాలని చూసినప్పటికి, వెనక్కి తగ్గలేదని, ఆదేమని నిలదీస్తే పోలీసులు సమాధానం చెప్పలేదన్నారు.

# మాకో రూలు, మీకో రూలా?

## వైసిపిపై పవన్ కళ్యాణ్ ఆగ్రహం

కుప్పంలో ప్రభుత్వం పోలీసులు, వ్యవహరించిన తీరు, రాష్ట్రంలో వైసీపీ సాగిస్తున్న అరాచకాలపై చర్చించేందుకే చంద్రబాబు నాయుడుని కలిసినట్లు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యేందుకు ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని ఆయన నివాసానికి పవన్ కళ్యాణ్ వెళ్లారు. భేటీ అనంతరం చంద్రబాబుతో కలసి విలేకరులతో మాట్లాడారు. తామిరువురమూ తాజా రాజకీయ పరిణామాలు, బ్రిటీష్ జీవో నంబర్ 1 తో ప్రభుత్వం సృష్టిస్తున్న ఆటంకాలపై చర్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాల హక్కులను జగన్ ప్రభుత్వం కాలరాస్తోంది అని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. కుప్పంలో చంద్రబాబు ను అడ్డుకోవటం సరికాదన్నారు. పెన్షన్ లను ఇస్టానుసారం తొలగిస్తున్నారు, రైతులకు మద్ధతు ధర కల్పించటం లేదు అని పవన్ కళ్యాణ్ విమర్శించారు. ప్రతిపక్షాలను ప్రజల్లో తిరగనివ్వటంలేదని ఆయన విమర్శించారు. ఓటమి భయంతోనే చెత్తజీవో లను తెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్టణంలో తనపై ఆంక్షలు పెట్టారని, ఇప్పుడు చంద్రబాబు వంటి సీనియర్ నాయకుడిని అడ్డుకుంటున్నారని పవన్ కళ్యాణ్  చెప్పారు. ఉమ్మడి రాష్ట్రానికి సిఎంగా చేసిన వ్యక్తి పట్ల ప్రభుత్వం ఇలా వ్యవహరించటం దుర్మార్గం అని మండిపడ్డారు. ఫ్లెక్సీ లను నిషేధించామని చెబుతున్న ప్రభుత్వం జగన్ పుట్టిన రోజుకు అన్నీ చోట్లా ఫ్లెక్సీలు పెడితే ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కోవిడ్ సమయంలో అందరికీ ఆంక్షలు విధించినా, వైసీపీ నాయకులకు మాత్రం లేవన్నారు. తాజాగా జీవో నంబరు 1 సైతం అంతేనని, దాని నిబంధనలు అన్నీ ప్రతిపక్షలకే వర్తిస్తాయా అని ఆయన ప్రశ్నించారు. సభలు జరుగుతుంటే శాంతిభద్రతలు చూడాల్సింది ప్రభుత్వ యంత్రాంగమేనన్నారు. పోలీసులు బందోబస్తు ఇవ్వకపోతే ఏమానాలని ఆయన ప్రశ్నించారు. పోలీసుల బదులు తాము లాఠీలు పట్టుకోవాలా? అప్పుడు పోలీసులు ఏం చేస్తారు? అని ఆయన దుయ్యబట్టారు. కందుకూరు, గుంటూరులలో ఘటనలు సెక్యూరిటీ పరంగా జరిగిన వైఫల్యమేనన్నారు. కోడికత్తి డ్రామాలు ఆడే పార్టీయే వాటి వెనుక వున్నట్లు అనుమానం కలుగుతుందని చెప్పారు. సభలకు భద్రత ఇవ్వకపోవటం కుట్ర కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం పేదప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఫలితాన్ని ఇస్తుంటే గుంటూరులో సంక్రాంతి కనుకకోసం అంతమంది ఎందుకు తరలి వస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి వైసీపీ నాయకులకు కళ్లముందు కన్పిస్తోందని చెప్పారు. వైసీపీ అరాచకాలను అడ్డుకునేందుకు బిజెపితోనూ తాను సంప్రదిస్తానని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తమపై ఎవరూ ఎదురుతిరగకూడదు అనేది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. తనపై విమర్శలు చేస్తున్న వైసీపీ వాళ్ళ నోళ్ళు పాచినోళ్ళు అని ఆయన విమర్శించారు. ఇరిగేషన్ గురించి తెలియని అంబటి నాపై విమర్శలు చేస్తారా? విధానాలపై మాట్లాడలేరా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.  తాను యాత్రకోసం వారాహి కొనుగోలు చేస్తే వైసీపీ పిచ్చి మాటలు మాట్లాడుతోంది అని ఆయనన్నారు. ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా గళం వినిపించాలనే ఆలోచనతోనే చంద్రబాబు నాయుడును కలిసినట్లు పవన్ కళ్యాణ్ వివరించారు.



# 'యువగళం'కు భద్రత కల్పించాలి

**- డిజిపికి వర్లరామయ్య లేఖ -**

రాజకీయ వ్యతిరేకులు, ఫాక్షనిస్టుల నుంచి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రాణాలకు ముప్పు వుందని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. అందువల్ల ఈనెల 27వ తేదీ నుంచి లోకేశ్ తలపెట్టిన యువగళం పాదయాత్రకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఆయన కోరారు. ఈమేరకు రాష్ట్ర డీజీపీకి సోమవారం వర్ల రామయ్య లేఖ రాశారు. ఆ లేఖను హోం శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి జత చేశారు. పాదయాత్రకు అనుమతి కూడా ఇవ్వాలని ఆ లేఖలో వర్ల కోరారు. లోకేశ్ వ్యక్తిగత సిబ్బంది అయిన నరేశ్ పాదయాత్రకు సంబంధించిన వ్యవహారాలు చూసుకుంటారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇటీవల లోకేశ్‌ను టార్గెట్ చేస్తూ కొంతమంది సంఘవిద్రోహ శక్తులు బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. లోకేష్ పాదయాత్రకు భద్రతా ఏర్పాట్లు చేయాల్సిందిగా రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఆదేశాలు జారీ చేయాలని వర్ల రామయ్య ఆ లేఖలో డీజీపీని కోరారు.

# ఎన్టీఆర్ ప్రత్యేకం

చైతన్యరథం
https://www.teugudesam.org/

తెలుగు రాజకీయాల్ని ఎన్టీఆర్ ఒక మలుపు తిప్పి ఈ జనవరి 9 నాటికి 40 ఏళ్లు అవుతుంది. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంతో తెలుగువారి రాజకీయ. సామాజిక చరిత్ర మలుపు తిరిగిన వైనం.





# అప్పటికీ ఇప్పటికీ తిరుగులేని, తిరగరాయలేని ఎన్టీఆర్ రికార్డు

ప్రజల మనిషి ఎన్ టి రామారావు నటుడిగానే కాదు, రాజకీయ నాయకుడిగా స్థాపించిన రికార్డులు అన్నీఇన్నీ కావు. తెలుగుదేశం పార్టీ పెట్టిన 9 నెలలకే ప్రజల మెప్పు పొంది, అధికారాన్ని కైవసం చేసుకోవడం అనే రికార్డుని అప్పటికి, ఇప్పటికీ మరొక పార్టీ ఛేదించలేకపోయింది. డిఎంకె పార్టీని 1949లో ప్రారంభిస్తే, 18 ఏళ్ల తర్వాత గాని అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయింది. కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీని 2012 లో ఏర్పాటు చేస్తే, 2015లో అధికారంలోకి వచ్చారు. చిరంజీవి ఎన్టీఆర్ రికార్డుని బద్దలు చేయాలని, 2009 ఎన్నికలకు 8 నెలల ముందే ప్రజారాజ్యం పార్టీని పెట్టారు. కాని ఎన్నికల్లో విజయం సాధించలేకపోయారు. కెసిఆర్ 2001 లో టిఆర్ఎస్‌ని ప్రారంభిస్తే, 2014 నాటికి అధికారంలోకి వచ్చారు. జగన్ మోహన్ రెడ్డి 2011లో వైసిపిని ఏర్పాటుచేస్తే, 2019లో గాని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోయారు. ఆ రకంగా అది ఎవరూ బ్రేక్ చేయలేక పోయిన రికార్డు. అదొక్కటే రికార్డు కాదు. 30 ఏళ్ల పాటు కొనసాగిన కాంగ్రెస్ ఏకచ్ఛత్రాధిపత్యాన్ని ఒక్కసారిగా కూల్చివేశారు. మొట్టమొదటి ఎన్నికల్లోనే ఎక్కువ శాతం ఓట్లు తెచ్చుకున్న ఘనత కూడా ఎన్టీఆర్‌దే. 1983లో 46 శాతం ఓట్లు సాధించారు. రాజకీయ నేపథ్యం లేకుండా ఒక్కసారిగా అధికారంలోకి రావడం ఎన్టీఆర్ ప్రత్యేకత. ఎంజిఆర్‌కి, ఎన్టీఆర్‌కి తేడా ఇదే. ఎంజిఆర్ 1953 నుంచి డిఎంకె లో సభ్యుడు. ఎన్టీఆర్‌కి 1982 వరకు రాజకీయాలతో ఏ రకమైన సంబంధం లేదు.

**ఢిల్లీలో పాత్ర**

## జాతీయ రాజకీయాల్లో ప్రధాన పాత్ర

ప్రాంతీయ పార్టీ నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చినా, ఎన్టీఆర్ 1980వ దశకంలో జాతీయ రాజకీయాలను ప్రభావితం చేశారు. ప్రాంతీయ ఆకాంక్షలను గౌరవించే నిజమైన జాతీయవాదిగా ఆయనను దేశంలో అందరూ గుర్తించారు. అధికారంలోకి వచ్చిననాటి నుంచి జాతీయస్థాయిలో ప్రతిపక్షాలను ఒక వేదిక మీదకు తీసుకురావడానికి ఎన్టీఆర్ నిర్విరామ కృషి చేశారు.



**ప్రజలే దేవుళ్లు**

## ప్రజావాహిని ఎదుట ప్రమాణస్వీకారం

తొలిసారిగా ప్రజల సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన ఘనత కూడా ఎన్టీఆర్‌దే. 1983 జనవరి 9న ఆయన హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో లక్షలాది ప్రజల ఎదుట ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు రాజ్ భవన్‌లో కొద్దిమంది ప్రముఖుల సమక్షంలో ఈ స్వీకరణ జరిగేది.



**జాతీయవాది**

## ప్రాంతీయ పార్టీలకు గౌరవం

ఎన్టీఆర్ రాకతో ప్రాంతీయ పార్టీలకి గౌరవం పెరిగింది. లెజిటమసీ ఏర్పడింది. దీనికి కారణమేంటంటే, ఎన్టీఆర్ ప్రాంతీయ వాదం ప్రాంతీయ ద్వేషాన్ని రెచ్చగొట్టేది కాదు. ఒక ప్రాంతీయపార్టీ నాయకుడిగా వచ్చినా, ఏనాడు మరొక ప్రాంతం వారికి, మరొక వర్గం వారిని కించపరచడం గాని, శత్రువులుగా చూడటం గాని ఎన్టీఆర్ చేయలేదు. అందుకే ప్రాంతీయ నాయకుడిగా ఉన్నప్పటికీ నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఆయన ఎదిగారు.

**చరిత్ర**

## తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన లెజెండ్



భాషా ప్రయుక్త రాష్ట్రం 1956లోనే ఏర్పడినా కూడా, తెలుగువాళ్లకి ఐడెంటిటీ క్రైసిస్ ఉండేది. ఇవాళ యువతకి ఈ విషయం పట్ల అవగాహన లేదు. ఆ తర్వాత 3 దశాబ్దాలు గడిచినా, తెలుగువాళ్లు మదరాసీలగానే ఉత్తరాదిలో పరిగణింపబడేవాళ్లు. ఎన్టీఆర్ చారిత్రక గెలుపుతో దేశవ్యాప్తంగా తెలుగువాళ్లకి గుర్తింపు వచ్చింది. ఆంధ్రావాలా అనే మాట పాపులర్ అయింది. ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్ర వల్ల, హైదరాబాద్, అలాగే ఢిల్లీలో ఏపి భవన్ కూడా జాతీయ రాజకీయాల్లో మార్పులకి కేంద్రమయ్యాయి. 1980వ దశకంలో దేశంలో ప్రతిపక్ష రాజకీయాలు చాలావరకు ఎన్టీఆర్ చుట్టూ, ఏపి చుట్టూ తిరిగేవి.

**చైతన్యం**

## తెలుగువారిలో పెరిగిన రాజకీయ చైతన్యం

ఎన్టీఆర్ రాకతో ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ చైతన్యం పెరిగింది. అంతకుముందు రాజకీయాలు కొద్ది కుటుంబాలకే పరిమితంగా ఉండేవి. సామాన్యులకు ఎమ్మెల్యేలు, ఎంపిలు అంటే ఎవరో కూడా తెలిసేది కాదు. చైతన్యరథం మీద ఆయన చేసిన విస్తృత ప్రచారం వల్ల రాష్ట్రంలో మూలమూలలా రాజకీయ చైతన్యం వెల్లివిరిసింది. ఓటు అనేది ఒక ఆయుధమని చిట్టచివరి ఓటరుకి కూడా అర్థమయ్యేట్టు చెప్పడంలో ఎన్టీఆర్ విజయం సాధించాడు. టీవీలు, సామాజిక మాధ్యమాలు లేనికాలంలో రాజకీయాన్ని ప్రజల ముంగిటకి తీసుకొచ్చారు.